# విశాల భారతి

తెలుగు దినపత్రిక

10-07-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 186




## నత్తనడకన సింగూరు మరమ్మతులు

- రూ. 16 కోట్ల నిధులున్నా మరమ్మతులు మందకొడిగా సాగుతున్నాయి
- కాంట్రాక్టర్ల జాప్యం , అధికారుల పర్యవేక్షణ లోపం తీవ్రంగా ఉంది
- సాగునీరు అందక వరుస సీజన్లలో రైతులు నష్టపోతున్నారు
- వరదలు వస్తే ప్రాజెక్టు మనుగడకు ప్రమాదం పొంచి ఉంది
- నిల్వ సామర్థ్యం తగ్గడంతో తాగునీటికి ఇబ్బందులు తప్పవు

02

## రూ.3 కోట్ల సర్కారు
# భూమి స్వాహా

- అధికారుల అండతోనే అక్రమ రిజిస్ట్రేషన్?
- సందయ్యనగర్‌లో 'నకిలీ' పర్వం.. ప్రభుత్వ స్థలానికి దర్జాగా రిజిస్ట్రేషన్..?
- అధికారుల నిర్లక్ష్యం.. అక్రమార్కులకు వరప్రసాదం
- రూ.3 కోట్ల భూమి ప్రైవేటు పరం
- బోర్డు లేదు.. ఫెన్సింగ్ లేదు.. సర్కారు భూమిపై అక్రమార్కుల జెండా


దర్జాగా నిర్మాణ పనులు చేపట్టిన కబ్జాదారులు

**సైబరాబాద్ విశాలభారతి:** ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైంది. కోట్లాది రూపాయల విలువైన సర్కారు భూములు కళ్ల ముందే కబ్జాకు గురవుతున్నా.. సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. శేరిలింగంపల్లి మండలం సందయ్యనగర్ కాలనీలో సుమారు రూ.3 కోట్ల విలువ చేసే 200 గజాల ప్రభుత్వ స్థలం అక్రమార్కుల పాలు కావడం ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతోంది. గత 25 ఏళ్లుగా సర్కారు రికార్డుల్లోనే ఉన్న ఈ స్థలాన్ని నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకుని, యథేచ్ఛగా నిర్మాణ పనులు చేపడుతున్నా.. రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖలు చోద్యం చూడటం వెనుక భారీ హస్తమే ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కాగితాలకే పరిమితమైన నివేదికలు...**

సందయ్యనగర్ కాలనీ పరిధిలోని సర్వే నంబర్లు 322 నుంచి 328 వరకు ఉన్న సదరు భూమి పూర్తిగా ప్రభుత్వానిదేనని గతంలో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరిపి తేల్చారు. ఆ స్థలంపై ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత హక్కులు లేవంటూ ఉన్నతాధికారులకు స్పష్టమైన నివేదిక కూడా సమర్పించారు. అయితే, ఆ నివేదికలు కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప క్షేత్రస్థాయిలో భూమికి రక్షణ కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. అక్కడ కనీసం ప్రభుత్వ భూమి అనే బోర్డు పెట్టకపోవడం,

మిగతా 2లో..

# ఫీజు.. బేజారు!

## ఫీజు బకాయిల వల్ల కాలేజీలు టీసీలు ఇవ్వడం లేదు

- బకాయిల మొత్తంలో ప్రభుత్వ, సంఘాల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి
- నిధుల విడుదలలో ప్రభుత్వాల అలసత్వం కొనసాగుతోంది
- బడ్జెట్ కేటాయింపులున్నా, విద్యార్థులకు నిధులు చేరడం లేదు
- నిధుల విడుదలకు రోడ్ మ్యాప్ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం
- సమస్య పరిష్కారం కోసం ఈ నెల 20న విద్యార్థుల నిరసన



**తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం విద్యార్థుల భవితవ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రభుత్వ బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేటు విద్యా సంస్థలు సర్టిఫికెట్లు నిలిపివేస్తూ ఒత్తిడి చేస్తున్నాయి. ఫీజు చెల్లిస్తేనే టీసీలు జారీ చేస్తామని యాజమాన్యాలు తెగేసి చెప్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గడచిన కాలం నుంచి నిలిచిపోయిన నిధులు, ప్రస్తుత ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఈ సంక్షోభం మరింత ముదిరింది.**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ప్రభుత్వం విడతల వారీగా చెల్లిస్తున్నామని బుకాయిస్తుండగా, విద్యా సంస్థల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. అడ్మిషన్ల సమయం సమీపిస్తుండటంతో వేలాది మంది విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయి. ఈ సమస్యకు పరిష్కారం లభించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉంది. ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఫీజు బకాయిల లెక్కలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థి సంఘాలు రూ. 11 వేల కోట్లని, హరీశ్‌రావు రూ. 19 వేల కోట్లని, యాజమాన్యాలు రూ. 9 వేల కోట్లని అంచనా వేస్తున్నాయి. అయితే హైకోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం కేవలం రూ. 1,650 కోట్లు మాత్రమే బకాయి ఉన్నట్లు పేర్కొనడం గందరగోళానికి దారితీస్తోంది. అధికారికంగా స్పష్టమైన సమాచారం లేకపోవడం వల్ల ఎంతమందికి సాయం అందాలో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. మార్చి చివరి నాటికి ప్రభుత్వం చెల్లించాల్సిన అసలు బకాయి రూ. 6,878.63 కోట్లుగా తేలింది. ఇందులో అత్యధికంగా బీసీ విద్యార్థులకే రూ. 3,482.11 కోట్లు చెల్లించాల్సి ఉంది. మైనారిటీలకు రూ. 1,179.38 కోట్లు, ఎస్సీలకు రూ. 1,171.27 కోట్లు, ఈబీసీలకు రూ. 580.68 కోట్లు, దివ్యాంగులకు రూ. 42 లక్షలు అందాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి బకాయిలు పేరుకుపోగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోంది. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి పదేపదే చెప్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రభుత్వ ఖజానా పరిస్థితి దయనీయంగా మారడంతో నిధుల విడుదల మందగించింది. గత రెండున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ. 2,050.01 కోట్లు మాత్రమే. ఇందులో బీసీలకు దక్కింది రూ. 662.63 కోట్లు కాగా, దాదాపు 6,16,361 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. అయినప్పటికీ మార్చి నాటికి బీసీలకు చెల్లించాల్సిన బకాయి రూ. 1,359.94 కోట్లుగా మిగిలిపోయింది. సంక్షేమాన్ని భవిష్యత్తు పెట్టుబడిగా భావిస్తున్నామని ప్రభుత్వం చెప్తున్న మాటలకు, ఆచరణకు మధ్య ఉన్న వ్యత్యాసం విద్యార్థుల చదువుపై ఆటంకాలను సృష్టిస్తోంది. ఈ తీరుపై విమర్శలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి. ప్రభుత్వ విధానాలతో ప్రైవేటు విద్యా సంస్థలు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్టిఫికెట్ల కోసం కళాశాలలు ఒత్తిడి చేస్తుండటం, కొత్త అడ్మిషన్ల సమయంలో ఫీజు భారం పెరుగుతుండటంతో పేద విద్యార్థులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం జారీ చేసిన కొత్త నిబంధనలను సవాలు చేస్తూ కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. కోర్టు జోక్యం చేసుకుని నిబంధనల అమలును నిలిపివేసి,

మిగతా 2లో..

## 1,500 కండక్టర్ పోస్టులకు
# త్వరలో నోటిఫికేషన్!



- పదో తరగతి మార్కులే ప్రాతిపదిక
- 1,500 కండక్టర్ పోస్టుల నియామకానికి సర్కారు గ్రీన్ సిగ్నల్
- నియామక బాధ్యత ఆర్టీసీ యాజమాన్యానిదే
- తెలంగాణలో కండక్టర్ల భర్తీ ఇదే మొదటిసారి
- మార్కులు, గ్రేడింగ్‌ల లెక్కపై ఎస్సెస్సీ బోర్డు క్లారిటీ కోసం వెయిటింగ్

03

## పోక్సో కేసులో బెయిల్ లభిస్తుందా..?



- ఇవి సాధారణంగా నాన్-బెయిలబుల్ కేసులు
- ఆధారాలు లేకపోతే బెయిల్ వచ్చే అవకాశం ఉంది
- 90 రోజుల్లో చార్జిషీట్ వేయకపోతే బెయిల్ వస్తుంది
- దర్యాప్తుకు సహకరిస్తామంటే కోర్టు బెయిల్ ఇస్తుంది
- రూ. లక్ష పూచీకత్తుతో బెయిల్ లభించింది
- పరీక్షల కోసం గతంలో బెయిల్ పొందాడు

02



## బీఆర్ఎస్ ఖాతాలో
# 1400 కోట్లు

- బీఆర్ఎస్ అవినీతి సొమ్మును బాధితులకు పంచాలని డిమాండ్
- ప్రజా సమస్యలే తన లక్ష్యమని కవిత స్పష్టం చేశారు
- తమ పార్టీని చూసి వారు భయపడుతున్నారని విమర్శించారు
- జర్నలిస్టులను భయపెడుతున్నారని ఆరోపించారు
- ఇకపై బీఆర్ఎస్‌తో కలిసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు
- అక్రమ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక

02

# తెలంగాణలో కాంగ్రెస్ ఖతం



- రేవంత్ రెడ్డి సొంత సర్వేలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత
- ఇప్పుడు ఎన్నికలు జరిగితే 78 సీట్లతో బీఆర్ఎస్ విజయం
- మీడియా, ఇంటెలిజెన్స్ సంస్థల నివేదికల్లోనూ కాంగ్రెస్ వైఫల్యం
- ఫలితాలు తట్టుకోలేకనే సీఎం అవాకులు చెలరు
- ఇచ్చిన గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

03

## మాయమవుతున్న దేవుడి మాన్యాలు!



- జిల్లాలో 6,700 ఎకరాలకు పైగా దేవుడి భూములు అన్యాక్రాంతమయ్యాయి
- శాఖల సమన్వయ లోపం, ఉదాసీనతతో అక్రమాలు పెరుగుతున్నాయి
- ఆదాయం లేక పూజలు, ధూపదీప నైవేద్యాలకు నోచుకోవడం లేదు
- తీర్పులు ఉన్నా క్షేత్రస్థాయిలో కబ్జాలు ఆగడం లేదు
- కబ్జాల నివారణకు ప్రభుత్వం అత్యాధునిక సర్వే చేపట్టింది
- భూములను విడిపించి దేవాలయాల స్వాధీనంలోకి తేవాలి

03



## 140 కోట్ల జనాభా ఉన్నా
# క్రీడల్లో వెనకబడ్డాం

- కేంద్ర విధానాల వల్లే భారత్ క్రీడల్లో వెనుకబడిందని విమర్శ
- గచ్చిబౌలిలో 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' ప్రారంభం
- గత 12 ఏళ్లుగా క్రీడలను బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- పీపీపీ విధానంతో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల తయారీ
- 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
- పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు

02

# బీఆర్ఎస్ ఖాతాలో 1400 కోట్లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. సొంత పార్టీ స్థాపించి ప్రజాక్షేత్రంలో నిలబడిన కవిత, బీఆర్ఎస్ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీ ప్రారంభించిన తొలి ఆరు నెలలు కేవలం ప్రజా సమస్యలపైనే దృష్టి సారించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అయితే, తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి వెయ్యికి పైగా ఫిర్యాదులు పంపడం వారి భయానికి నిదర్శనమని కవిత విమర్శించారు. జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేస్తూ, తమ వార్తలు రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మీడియాపై ఆధిపత్యం చెలాయించాలని చూడటం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనమని, ప్రజాస్వామ్య విలువలను ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. డబ్బు బలంతో మీడియాను కొనుగోలు చేసి తమ గొంతు నొక్కాలని చూడటం సిగ్గుచేటని కవిత నిలదీశారు. రూ. 188 కోట్ల భారీ మొత్తంతో కేటీఆర్ పయోనీర్ అనే ఇంగ్లీష్ దినపత్రికను కొనుగోలు చేశారని ఆమె ఆరోపణలు గుప్పించారు. క్విడ్ ప్రో కో ఒప్పందాల్లో భాగంగా తన మిత్రుడికి చెందిన ప్రదీప్ కన్‌స్ట్రక్షన్ సంస్థకు అక్రమంగా అనుమతులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. పార్టీని బాధ్యతాయుతంగా నడపాల్సిన నాయకులు, నేడు అంబోతుల్లా వ్యవహరిస్తూ నీతి నియమాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఒక రాజకీయ పార్టీగా తమ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే హక్కు తమకు లేదా అని ప్రశ్నించారు. ప్రజల కోసం పనిచేసే సంస్థలను అధికారికంగా అణచివేయాలని చూడటం ఆ పార్టీ నైతిక పతనాన్ని సూచిస్తోందని, నిజాన్ని ఎప్పటికీ దాచలేరని కవిత హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీకి నిధుల మూలాలపై ఆమె సంచలన ప్రశ్నలు సంధించారు. ఆ పార్టీ అకౌంట్‌లో ఉన్న రూ. 1400 కోట్ల నగదు క్విడ్ ప్రో కో ద్వారా సంపాదించిన



అవినీతి సొమ్ము కాదా అని నిలదీశారు. ఈ నిధులను తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ కోటి రూపాయల చొప్పున పంపిణీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు అన్యాయం చేస్తూ, వారి తరఫున పోరాడుతున్న తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఆడబిడ్డ ధైర్యంగా పోరాడుతుంటే ఇన్ని కుట్రలు చేయడం ఆ పార్టీకి తగదని హితవు పలికారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై తనతో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అక్రమాలను ప్రజలకు వివరించడమే తన లక్ష్యమని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. బీఆర్ఎస్‌లోకి మళ్లీ వెళ్తానంటూ జరుగుతున్న ప్రచారాన్ని కవిత తీవ్రంగా ఖండించారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ఆ పార్టీలో చేరే అవకాశమే లేదని స్పష్టం చేశారు. స్వయంప్రతిపత్తితో నడుస్తున్న తమ పార్టీని దెబ్బతీయాలని చూసే వారికి భవిష్యత్తులో గట్టి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడేది లేదని, తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువలు కాపాడాల్సిన నాయకులే అవినీతికి పాల్పడటం రాష్ట్ర దురదృష్టమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రయాణం ప్రజల కోసమేనని, ఈ విషయంలో రాజీ పడేది లేదని కవిత పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండగట్టడంలో తాను ముందుంటానని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూముల దోపిడీపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఫినిక్స్ సంస్థకు రూ. 80 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అప్పనంగా కట్టబెట్టారని ఆరోపించారు. ఆ సంస్థ యజమాని నేపథ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, 33 లక్షల టన్నుల కలప అక్రమ రవాణాపై గతంలో నమోదైన కేసులను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. భూ దోపిడీ వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆమె ఆరోపణలు చేశారు. రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, అక్రమాలకు సహకరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడటంలో విఫలమైన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దోపిడీదారుల బాగోతాన్ని ప్రజల ముందు ఉంచుతామని ఆమె ప్రకటించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే భూ ఆక్రమణలపై సమగ్ర రివ్యూ జరుపుతామని కవిత హెచ్చరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో జరిగిన భూ కేటాయింపులన్నీ పరిశీలిస్తామని, అవినీతి సొమ్ము మొత్తం కక్కిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు లూటీ చేసిన వారెంతటి వారైనా వదిలేది లేదని ఆమె పేర్కొన్నారు. దోచుకున్న ప్రతి పైసాను వెనక్కి రప్పించి, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి వినియోగిస్తామని హామీ ఇచ్చారు. క్విడ్ ప్రో కో వ్యవహారాలపై లోతుగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు. ప్రజల ఆస్తిని కాపాడటమే తన ప్రాథమిక లక్ష్యమని కవిత ఉద్ఘాటించారు. రాజకీయ కక్ష సాధింపులు కాకుండా, నిజమైన ప్రజా పాలన అందించడమే తమ ముందున్న తక్షణ కర్తవ్యమని ఆమె తెలిపారు. పారదర్శకమైన పాలన కోసమే తమ పోరాటమని కవిత పేర్కొన్నారు.



# ఫీజు.. బేజారు!

మొదటి పేజీ తరువాయి

నిధుల విడుదలపై పూర్తిస్థాయి రోడ్ మ్యాప్ సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినా ఫలితం కనిపించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలోని ఆర్థిక చిక్కులు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యా రంగాన్ని దెబ్బతీస్తోంది. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఒక ఆశాదీపం వంటిది. దీన్ని సకాలంలో అమలు చేయడంలో విఫలమైతే సామాజిక న్యాయానికి విఘాతం కలుగుతుందని మేధావులు హెచ్చరిస్తున్నారు. ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. నిధుల కేటాయింపులు చేసినప్పటికీ, ఖర్చు చేయడంలో ప్రభుత్వ అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. 202425 ఆర్థిక సంవత్సరంలో బీసీ సంక్షేమ శాఖకు రూ. 9,506 కోట్లు కేటాయించినా, విడుదల చేసింది రూ. 6,211 కోట్లు మాత్రమే. అందులో ఖర్చయింది కేవలం రూ. 1,932 కోట్లు మాత్రమే. అదేవిధంగా 202526 ఆర్థిక సంవత్సరంలో రూ. 11,607 కోట్లు కేటాయించగా, రూ. 7,214 కోట్లు విడుదలయ్యాయి. అయితే అందులో ఖర్చయింది రూ. 3,073 కోట్లు మాత్రమే. బడ్జెట్ కేటాయింపులకు, క్షేత్రస్థాయిలో అందుతున్న నిధులకు పొంతన లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం నిధుల విషయంలో పారదర్శకత పాటించకపోవడం వల్లే విద్యార్థులు రోడ్డెక్కాల్సి వస్తోంది. ఈ సమస్య పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఈనెల 20న 'మిలియన్ మార్చ్'కు పిలుపునిచ్చాయి. విద్యా శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రిపై ఈ సమస్య వల్ల తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో అడ్మిషన్ల ప్రక్రియ సజావుగా సాగాలంటే ఫీజు బకాయిల సమస్యకు తక్షణమే ముగింపు పలకాలి. ప్రభుత్వం, విద్యా సంస్థల మధ్య ఉన్న వివాదంలో విద్యార్థులు బలవుతున్నారు. చదువుకు ఆటంకం కలగకుండా చూడాల్సిన ప్రభుత్వం, కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి. సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా, అర్హులైన విద్యార్థులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది. ప్రైవేటు విద్యా సంస్థలు తల్లిదండ్రులపై భారం మోపకుండా, ప్రభుత్వం తన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి. అప్పుడే విద్యార్థులందరికీ నాణ్యమైన ఉన్నత విద్య అందుతుంది. రాజకీయ విమర్శలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలకులు వ్యవహరించాల్సి ఉంది.

## మక్కాలో కుటుంబంతో ముజీబ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మక్కాలో తెలంగాణ నాన్‌గెజిటెడ్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎం. హుస్సేనీ (ముజీబ్), తన కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర పుణ్యక్షేత్రమైన మక్కాలో ఉమ్రా తీర్థయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అల్లాహ్ ఆశీస్సులతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. పవిత్రమైన కాబా గృహం వద్ద ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతియుతమైన జీవనాన్ని గడపాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేసేలా తనకు శక్తిని, ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన అల్లాహ్‌ను కోరుకున్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందడం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా, తెలుగు ప్రజలందరూ ప్రపంచవ్యాప్తంగా కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించాలని, తెలుగు రాష్ట్రాల్లో సోదరభావం, ఐకమత్యం వెల్లివిరియాలని ఆయన మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఉమ్రా యాత్ర అనేది ఒక ఆధ్యాత్మిక ప్రయాణమని, అటువంటి పవిత్రమైన స్థలంలో మనసు నిశ్చలంతో కోరుకున్న కోరికలు ఫలిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా తన సేవా కార్యక్రమాలను మరింత ఉత్సాహంతో కొనసాగిస్తానని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ వేదికగా నిరంతరం పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు.



## రూ.3 కోట్ల సర్కారు భూమి స్వాహా

మొదటి పేజీ తరువాయి

ఫెన్సింగ్ వేసి రక్షించకపోవడంతో అక్రమార్కులకు కాసుల కక్కుర్తి పెరిగింది. అధికారుల నిర్లక్ష్యాన్నే ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు నకిలీ పత్రాలు సృష్టించి, పీటీఐఎన్ (PTIN) నంబర్ 1120017663, డాక్యుమెంట్ నంబర్ 5552/2025 ఆధారంగా దర్జాగా రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నట్లు తెలుస్తోంది.

**కళ్లు మూసుకున్న సీఎంసీ..టౌన్ ప్లానింగ్..**

ప్రభుత్వ స్థలమని తెలిసిన చోట ఇప్పుడు ఏకంగా భవన నిర్మాణాలు జరుగుతున్నా అటు జీహెచ్ఎంసీ, ఇటు టౌన్ ప్లానింగ్ విభాగాలు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. అసలు ప్రభుత్వ రికార్డుల్లో నిక్షిప్తమై ఉన్న భూమికి రిజిస్ట్రేషన్ ఎలా సాధ్యమైందన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ వ్యవహారంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిబంధనల ప్రకారం జరిగిందా, లేదా లంచాల వెల్లువలో చట్టాలను తుంగలో తొక్కారా అనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**పోరాటానికి సిద్ధం కాలనీవాసులు..**

ఎన్నో ఏళ్లుగా ఈ స్థలాన్ని కాలనీ ప్రజల అవసరాల నిమిత్తం కమ్యూనిటీ హాల్ లేదా పార్కు కోసం కేటాయించాలని సంధయ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుతోంది. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన కోట్లాది రూపాయల విలువైన భూమి ఇలా ప్రైవేటు వ్యక్తుల పరం కావడంపై అసోసియేషన్ ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ భూ కబ్జాపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని, అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి ప్రభుత్వ ఆస్తిని స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, కాలనీవాసులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# 140 కోట్ల జనాభా ఉన్నా క్రీడల్లో వెనకబడ్డాం




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

140 కోట్ల జనాభా గల భారతదేశం క్రీడారంగంలో వెనుకబడి ఉండటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గచ్చిబౌలిలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ వేదికపై కేంద్ర ప్రభుత్వ క్రీడా విధానాల వైఫల్యంపై నిప్పులు చెరిగారు. దేశంలో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవ లేకున్నా, సరైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. పీటీ ఉష, మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో యూనివర్సిటీ లోగో, వెబ్‌సైట్ ఆవిష్కరించిన సీఎం, క్రీడా రంగానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. అకాడమీల స్థాపన, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా పతకాల పట్టికలో భారత్ స్థానాన్ని మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిందని ఆయన సభికులకు వివరిస్తూ రాష్ట్ర క్రీడా భవిష్యత్తుపై తనదైన శైలిలో భరోసా ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో 23 ఏళ్ల క్రితమే అంతర్జాతీయ స్థాయి క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేశామని సీఎం గుర్తు చేశారు. గత 12 ఏళ్ల కాలంలో వీటి నిర్వహణపై బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపలేదని, క్రీడా కేంద్రాలను నిర్లక్ష్యం చేయడం వల్ల నేడు అట్టడుగున ఉన్నామని ఆయన మండిపడ్డారు. ప్రపంచస్థాయి పోటీల్లో భారత్ పతకాలు సాధించలేకపోవడానికి ప్రభుత్వాల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యంతో క్రీడల్ని ప్రోత్సహించే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. దేశం గర్వించే క్రీడాకారులను, వ్యాపారవేత్తలను భాగస్వాములను చేసి క్రీడా రంగాన్ని బలోపేతం చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రతిభ గల యువతను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన శిక్షణ, సౌకర్యాలు కల్పిస్తామని, పతకాల వేటలో భారత్ దూసుకుపోయేలా చర్యలు తీసుకుంటామని ఆయన సభలో సవినయంగా హామీ ఇచ్చారు. షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థకు చెందిన 'ఇండియాస్ నెక్స్‌జెన్ సోలార్ మాడ్యూల్' కేంద్రాన్ని రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. పారిశ్రామిక అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇంధన రంగానికి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ సోలార్ ప్లాంట్ నిదర్శనమని ఆయన కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక పురోగతిలో పారిశ్రామిక రంగ పాత్ర కీలకమని, పరిశ్రమల స్థాపనకు పూర్తిస్థాయి మద్దతు అందిస్తామని ఆయన చెప్పారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని, పరిశ్రమల ద్వారా పరోక్షంగా వేల సంఖ్యలో బ్లూకాలర్ ఉద్యోగాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. రాష్ట్ర పారిశ్రామికీకరణ వేగవంతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయని, దీనివల్ల ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందని ముఖ్యమంత్రి సభికులకు వివరిస్తూ పారిశ్రామిక ప్రగతిపై తనదైన విజన్‌ను స్పష్టంగా వివరించారు. తెలంగాణను ఆర్థికంగా అగ్రగామిగా నిలిపేందుకు 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని రేవంత్ రెడ్డి గట్టిగా ప్రకటించారు. ఈ లక్ష్య సాధన కోసం క్షేత్రస్థాయిలో యువతకు నైపుణ్యాభివృద్ధి, మెరుగైన శిక్షణను పటిష్టం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, తద్వారా రాష్ట్రం ఆర్థిక శక్తిగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ లక్ష్యాలను ఆయన వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పారిశ్రామిక, క్రీడారంగాలను రెండు చక్రాలుగా భావిస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో యువతను భాగస్వాములను చేసి, వారి కలలను నిజం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని, పారదర్శకమైన విధానాలతో పరిశ్రమలను ఆకర్షించేందుకు తెలంగాణ సర్కార్ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం మెరుగుపరచడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడమే ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగానే సోలార్ ప్లాంట్ వంటి భారీ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని, ఇవి రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని ఆయన తెలిపారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నామని, పారిశ్రామిక రంగంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారిని సంసిద్ధం చేస్తామని వివరించారు. 2034 నాటి లక్ష్యం చేరుకోవడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, అభివృద్ధి ఫలాలు సామాన్యులకు చేరవేయడమే ప్రభుత్వ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనలో రెడ్ టేపిజం లేకుండా సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు వేగవంతం చేస్తున్నామని, పారిశ్రామిక దిగ్గజాలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని సభలో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ తన ప్రభుత్వ ఉద్దేశాన్ని స్పష్టంగా చాటి చెప్పారు.

# పోక్సో కేసులో బెయిల్ లభిస్తుందా..?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పోక్సో చట్టం కింద నమోదైన కేసులు అత్యంత తీవ్రమైనవిగా పరిగణించబడతాయి. ఈ నేరాలు నాన్‌బెయిలబుల్ కేటగిరీలో ఉంటాయి కాబట్టి, సాధారణ పరిస్థితుల్లో నిందితులకు సులభంగా బెయిల్ దక్కదు. చట్టం మైనర్ల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాధితుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, న్యాయస్థానాలు బెయిల్ మంజూరు చేసే విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తాయి. అయితే, దర్యాప్తు సంస్థలు ప్రాథమిక దశలో తగిన ఆధారాలు చూపలేకపోయినా, కేసులో లోపాలున్నా న్యాయమూర్తులు విచక్షణను ఉపయోగిస్తారు. చట్టం ప్రకారం అందరికీ బెయిల్ పొందే హక్కు ఉంటుంది, కానీ పోక్సో కేసులలో అది పూర్తిగా కోర్టు పరిశీలనపై ఆధారపడి ఉంటుంది. నిందితులు దర్యాప్తుకు సహకరించేలా, సాక్ష్యాలను తారుమారు చేయకుండా ఉండే హామీలు సమర్పించినప్పుడు మాత్రమే బెయిల్ లభించే వీలుంటుంది. చట్టం నిష్పాక్షికంగా విచారణ జరపాలనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిబంధనలను రూపొందించింది, బాధితులకు న్యాయం జరగాలని సమాజం కోరుకుంటుంది. చట్టబద్ధమైన గడువు దాటినప్పుడు నిందితులకు డీఫాల్ట్ బెయిల్ లభిస్తుంది. నిబంధనల ప్రకారం, పోలీసులు అరెస్ట్ చేసిన తొంబై రోజులలోపు చార్జిషీట్ దాఖలు చేయాలి. ఒకవేళ ఆ గడువులోపు దర్యాప్తు పూర్తి కాకపోతే, నిందితుడు డీఫాల్ట్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది చట్టపరమైన హక్కుగా పరిగణించబడుతుంది. పోలీసులు సకాలంలో పని పూర్తి చేయని పక్షంలో కోర్టులు నిందితుడిని జైలు నుంచి విడుదల చేస్తాయి. అయితే ఇది కేసులోని తీవ్రతపై ప్రభావం చూపదు. కేవలం దర్యాప్తులో జాప్యం జరిగినందుకు మాత్రమే ఈ వెసులుబాటు ఉంటుంది. చట్టం పకడ్బందీగా అమలు కావాలని, బాధితులకు సత్వర న్యాయం జరగాలని ఆశిస్తారు. ఈ ప్రక్రియలో న్యాయస్థానాలు బాధ్యతాయుతంగా నిర్ణయాలు తీసుకుంటాయి. డీఫాల్ట్ బెయిల్ అనేది పోలీసుల వైఫల్యానికి అద్దం పడుతుంది. వ్యవస్థలో ఉండే లోపాలను సవరించుకుని, బాధితులకు భరోసా కల్పించడం అత్యంత కీలకమైన అంశంగా నిలుస్తుంది, ఇది దేశ న్యాయవ్యవస్థలో ముఖ్యమైన ఘట్టం. నిందితులు సాక్ష్యులను ప్రభావితం చేయరని నమ్మకం కలిగించినప్పుడు బెయిల్ దక్కే అవకాశం పెరుగుతుంది. కోర్టు బెయిల్ మంజూరు చేసే ముందు నిందితుడి నేపథ్యం, నేర తీవ్రతను విశ్లేషిస్తుంది. పరస్పర అంగీకారంతో జరిగిన సంఘటనలా లేదా బలవంతంగా జరిగినదా అనే అంశాలను న్యాయమూర్తులు లోతుగా పరిశీలిస్తారు. బలమైన సాక్ష్యాధారాలు లేనప్పుడు, నిందితుడు పారిపోడని గ్యారెంటీ ఇచ్చినప్పుడు బెయిల్ పొందే అవకాశం ఉంటుంది. అయితే, సమాజంలో ఉండే అభద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. పోలీసులు సమర్పించే రిపోర్టుల ఆధారంగానే కోర్టులు తుది నిర్ణయం తీసుకుంటాయి. పారదర్శకమైన విచారణకు నిందితులు సహకరించాలని కోర్టులు షరతులు విధిస్తాయి. నిబంధనలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు చేసే అధికారం కూడా ఉంటుంది. బాధితుల ఆవేదనను, నిందితుల హక్కులను సమతుల్యం చేయడమే న్యాయస్థానాల ప్రధాన లక్ష్యం. బాధితులకు రక్షణ కల్పించే క్రమంలో న్యాయ వ్యవస్థ నిరంతరం నిఘా ఉంచుతుంది. బండి భగీరథ్ కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం చర్చనీయాంశమైంది.



ఈ కేసులో పోక్సో చట్టం కింద అభియోగాలు నమోదయ్యాయి, నిందితుడు మే పదహారున అరెస్ట్ అయ్యాడు. తొమ్మిది రోజుల తర్వాత అరెస్టయిన భగీరథ్ విషయంలో, చట్టపరమైన ప్రక్రియ సాగింది. నిందితుడు స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ పొంది, తిరిగి కోర్టును ఆశ్రయించాడు. లక్ష రూపాయల పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేస్తూ, సాక్షులను ప్రభావితం చేయవద్దని షరతు విధించింది. ఈ నిర్ణయం చట్టంలోని వెసులుబాట్లను, విచక్షణాధికారాన్ని స్పష్టం చేస్తోంది. న్యాయవ్యవస్థ నిందితుల హక్కులను, బాధితుల న్యాయం కోసం నిరంతరం శ్రమిస్తుంది. ప్రతి కేసులో ఉండే ప్రత్యేక పరిస్థితులను బట్టి కోర్టులు తీర్పునిస్తాయి. ఈ తీర్పు ద్వారా న్యాయ ప్రక్రియ పారదర్శకతను, బాధ్యతను సమాజానికి తెలియజేసింది. చట్టం అందరికీ సమానమేనని, ఆధారాలు సమర్పించడంలో జరిగే లోపాలు నిందితులకు లాభిస్తాయని ఈ సంఘటన రుజువు చేస్తోంది. పోక్సో కేసుల్లో తీర్పులు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. బాధితుల మానసిక స్థితిని అర్థం చేసుకుంటూ, న్యాయస్థానాలు వేగవంతమైన విచారణకు మొగ్గు చూపుతాయి. ఈ చట్టం మైనర్ల భద్రతకు పెద్దపీట వేస్తుంది. నేరం జరిగినప్పుడు సాక్ష్యాల సేకరణలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. చిన్న పొరపాటు కూడా నిందితులకు లాభించే అవకాశం ఉందని అనుభవం చెబుతోంది. బెయిల్ ఇవ్వడం అంటే నేరం నుంచి విముక్తి లభించినట్లు కాదు, కేవలం విచారణ సమయం వరకు బయట ఉండే అవకాశం మాత్రమే. విచారణ తర్వాత నేరం నిరూపితమైతే కఠినమైన శిక్షలు ఉంటాయి.

# క్రీడల అభివృద్ధిపై చర్చ

## సీఎంను కలిసిన పీటీ ఉష

**సైబరాబాద్ విశాల భారతి;** భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష గురువారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిశారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ భేటీలో గచ్చిబౌలిలో ఏర్పాటు చేస్తున్న స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభంపై చర్చించారు. యిపెసు యూనివర్సిటీ ద్వారా యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, అవకాశాలు లభిస్తాయని, రాష్ట్రం క్రీడా రంగంలో ముందంజలో నిలుస్తుందని ఇరువురూ అభిప్రాయపడ్డారు. క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పీటీ ఉష ప్రశంసించారు. యిపెసు ప్రారంభోత్సవానికి హాజరై క్రీడాకారులకు స్ఫూర్తినిస్తానని హామీ ఇచ్చారు.



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ ఐన పి.టి.ఉష**

# నత్తనడకన సింగూరు మరమ్మతులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని మంజీరా నదిపై నిర్మించిన సింగూరు ప్రాజెక్టు అత్యవసర మరమ్మతు పనులు నత్తనడకన సాగుతుండటంతో ఉమ్మడి మెదక్ జిల్లా రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. డ్యామ్ సేఫ్టీ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం రూ.16 కోట్ల నిధులను కేటాయించినా, పనులు మాత్రం ఆశించిన వేగం అందుకోలేకపోతున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా మరమ్మతులు జాప్యమవుతున్నాయని రైతులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1988లో ప్రారంభమైన ఈ భారీ ప్రాజెక్టు 29.917 టీఎంసీల గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉంది. హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలతో పాటు, సింగూరు ఆయకట్టు కింద 40 వేల ఎకరాలు, ఘనపురం ఆనకట్ట కింద మరో 20 వేల ఎకరాల సాగుకు నీరందిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు కొనసాగితే రైతుల జీవితాలు మరింత సంక్షోభంలో పడే ప్రమాదం పొంచి ఉంది. ప్రాజెక్టు నిర్మాణానంతరం రెండు దశాబ్దాల కాలం బాగున్నా, 2012 దాటిన తర్వాత నిర్వహణ లోపాలతో రివిట్‌మెంట్ తీవ్రంగా దెబ్బతిన్నది. రాళ్లు ఊడిపోవడం, కట్ట కుంగిపోవడం వంటి సమస్యలు



స్పష్టంగా కనిపిస్తున్నా, గతంలో అధికారులు పట్టించుకోలేదని నిపుణులు విమర్శిస్తున్నారు. 201516, 201819 సంవత్సరాలలో ప్రాజెక్టు పూర్తిగా ఖాళీగా ఉన్న సమయాలను కూడా మరమ్మతులకు ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. గతేడాది డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ జరిపిన సమగ్ర తనిఖీల్లో కట్ట భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కీలక నివేదిక సమర్పించింది. రక్షణ గోడలో చీలికలు, దెబ్బతిన్న రివిట్‌మెంట్, స్పిల్‌వే, ఎర్త్‌డ్యామ్ గ్యాలరీలకు వెంటనే అత్యవసర మరమ్మతులు చేయాలని ప్యానెల్ సూచించింది. అయినప్పటికీ, పనుల ఆరంభంలోనే జరిగిన వ్యూహాత్మక తప్పిదాలు ప్రాజెక్టు భద్రతను, నీటి నిల్వను పూర్తిగా ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అత్యవసరంగా చేయాల్సిన చోట కాకుండా, మరో చివర నుంచి పనులు మొదలుపెట్టడం వల్ల నీటిని నిల్వ చేయడం సాధ్యం కాకుండా పోయిందని నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లుల చెల్లింపుల్లో ప్రభుత్వ జాప్యం కారణంగా కాంట్రాక్టర్ పనులను కావాలనే నెమ్మదిగా సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత డిసెంబర్‌లో ప్రాజెక్టులో 15 టీఎంసీల నీరు ఉన్నప్పుడు మరమ్మతుల కోసం పూర్తిగా ఖాళీ చేశారు. ఫలితంగా యాసంగి సీజన్‌లో ఆయకట్టుకు భారీ నష్టం జరిగింది. ఇప్పుడు తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టులో కేవలం 4.5 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉంది. పనుల వేగం ఇలాగే ఉంటే ఈ వర్షాకాలంలో కూడా మరమ్మతులు పూర్తికావని, వచ్చే రబీ సీజన్ నాటికి ప్రాజెక్టు నిండదని ఇంజనీర్లు సైతం అంచనా వేస్తున్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టుపై ఆధారపడిన లక్షలాది మంది ప్రజల తాగునీటి సరఫరాపై కూడా తీవ్ర ప్రభావం పడుతుంది.

# 1,500 కండక్టర్ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ త్వరలో భారీ నియామక ప్రక్రియను చేపట్టనుంది. సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంది. గతంలో మూడు వేల డ్రైవర్, శ్రామిక్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించిన అధికారులు, ఇప్పుడు అదనంగా మరో 1500 కండక్టర్ పోస్టుల నియామకానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఈ తరహా నియామకాలు చేపట్టడం ఇదే మొదటిసారి కావడంతో నిరుద్యోగ యువతలో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతి ఏటా సిబ్బంది పదవీ విరమణ పొందుతుండటంతో డిపోలలో ఖాళీల సంఖ్య పెరుగుతోంది. రవాణా సేవలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్ సహా వివిధ రీజియన్లలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో తాత్కాలిక సిబ్బందిని నియమించారు. ఇప్పుడు శాశ్వత ప్రాతిపదికన 1500 మంది కండక్టర్ల నియామకానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో, ఆర్టీసీ యాజమాన్యం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. నియామక ప్రక్రియ చేపట్టే క్రమంలో ఆర్టీసీ యాజమాన్యం ఒక కీలక సాంకేతిక సమస్యను ఎదుర్కొంటోంది. సాధారణంగా కండక్టర్ ఉద్యోగాల ఎంపిక పదో తరగతిలో సాధించిన మార్కుల ప్రాతిపదికన జరుగుతుంది. కానీ గతంలో పదో తరగతి పరీక్షలకు గ్రేడింగ్ విధానం అమలులో ఉండేది, ప్రస్తుతం మార్కుల విధానం అమల్లోకి వచ్చింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల విద్యా అర్హతల్లో మార్కులు, గ్రేడ్ పాయింట్లు రెండు రకాలుగా ఉన్నాయి. అభ్యర్థుల మెరిట్ జాబితాను తయారు చేసేటప్పుడు వీటన్నింటినీ ఒకే ప్రామాణికంలోకి ఎలా మార్చాలనే దానిపై అధికారులు సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. గ్రేడింగ్ పాయింట్లను మార్కుల శాతంలోకి మార్చే విధానంపై స్పష్టత కోసం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఎస్సెస్సీ బోర్డుకు లేఖ



రాశారు. బోర్డు నుంచి సరైన మార్గదర్శకాలు వచ్చిన వెంటనే నియామక ప్రక్రియ వేగవంతం కానుంది. ఈ గందరగోళం తొలగిన తర్వాతనే నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. పదో తరగతి మార్కుల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తామని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలో గ్రేడింగ్ విధానం ఉన్నప్పుడు పాయింట్లు పొందిన విద్యార్థులు, ఇప్పుడు మార్కులు సాధించిన విద్యార్థులు పోటీ పడనున్నారు. పాయింట్లను మార్కుల్లోకి మార్చడం వల్ల అభ్యర్థుల మధ్య సమాన పోటీ ఉంటుంది. పారదర్శకంగా నియామకాలు చేపట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వివరించారు. ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సాంకేతిక సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నారు. ఎస్సెస్సీ బోర్డు ఇచ్చే సమాధానం అభ్యర్థుల భవిష్యత్తుకు కీలకం కానుంది. ఎంపిక విధానంపై అభ్యర్థులకు ముందే అవగాహన కల్పించేందుకు నోటిఫికేషన్లోనే పూర్తి వివరాలు పొందుపరుస్తారు. మార్కులు, పాయింట్ల గందరగోళం తొలగిపోతే మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు ఖరారు కానున్నాయి. అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, నియామకాలపై అప్‌డేట్స్ కోసం ఆర్టీసీ వెబ్‌సైట్‌ను అనుసరిస్తూ ఉండాలని సూచనలు అందుతున్నాయి. ఆర్టీసీ సంస్థ ప్రస్తుతం తన సామర్థ్యాన్ని పెంచుకునే పనిలో ఉంది. సిబ్బంది కొరత కారణంగా బస్సుల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని యాజమాన్యం కృతనిశ్చయంతో ఉంది. అందుబాటులో ఉన్న 1500 కండక్టర్ పోస్టుల నియామకం సంస్థలో ఉన్న మానవ వనరుల లోటును పూరించగలదు. ఇప్పటికే డ్రైవర్, శ్రామిక్ విభాగాల్లో నియామకాలు జరుగుతుండగా, కండక్టర్ల భర్తీతో రవాణా శాఖలో ఉత్సాహం కనిపిస్తోంది. కొత్తగా చేరే సిబ్బందితో డిపోల పనితీరు మెరుగుపడుతుందని అధికారులు ఆశిస్తున్నారు. అభ్యర్థులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నియామకాల్లో రిజర్వేషన్ల అమలుతో పాటు అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. పద్ధతి ప్రకారం నియామకాలు పూర్తయితే రవాణా వ్యవస్థలో వేగం పెరుగుతుంది. ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చేపట్టిన ఈ భారీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ తెలంగాణ నిరుద్యోగులకు పెద్ద ఊరటనిచ్చే పరిణామం కానుంది. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత దరఖాస్తులకు తగిన సమయం ఇస్తారు. అభ్యర్థులు తమ పదో తరగతి సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం శిక్షణ ఉంటుంది. కండక్టర్ బాధ్యతలు నిర్వహించేందుకు అవసరమైన నైపుణ్యాలను శిక్షణలో నేర్పిస్తారు. సంస్థ కల్పించే ఈ ఉద్యోగ అవకాశాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆశిస్తున్నారు. నియామక ప్రక్రియ అంతా ఆన్‌లైన్ ద్వారానే జరిగే అవకాశం ఉంది. ఎంపికైన వారికి ఆర్టీసీలో శాశ్వత ఉద్యోగ హోదా దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే ఖాళీలను భర్తీ చేస్తూ రవాణా సేవలను విస్తరిస్తోంది. అభ్యర్థులు సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మకుండా అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలి. ప్రక్రియ మొదలయ్యాక సమయం తక్కువగా ఉంటుంది కాబట్టి అభ్యర్థులు ముందుగానే సిద్ధమవ్వడం ఎంతో మంచిది. రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సుల సంఖ్యను పెంచడమే కాకుండా, సిబ్బందిని సైతం భర్తీ చేస్తోంది. 1500 కండక్టర్ల నియామకం కేవలం ఒక అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని ఖాళీలను భర్తీ చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయం. అభ్యర్థులు తమ అర్హతలను సరిచూసుకోవాలి. వయోపరిమితి, విద్యార్హతల విషయంలో నిబంధనలను పాటించాలి. బోర్డు నుంచి స్పష్టత రాగానే ప్రక్రియ ప్రారంభమవుతుంది. యువత ఉపాధి కల్పనలో భాగంగా చేపట్టిన ఈ నియామకాలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. అభ్యర్థులు ఏకాగ్రతతో ప్రిపేర్ అవ్వాలి. ఆర్టీసీ వంటి సంస్థలో ఉద్యోగం రావడం గౌరవప్రదమైన విషయంగా భావిస్తారు.



## సీఎంను కలిసిన యాదగిరిగుట్ట

# పాలక మండలి

**దేవస్థానం అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్లో జరిగిన ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఇటీవల నియమితులైన పాలక మండలి సభ్యులు ముఖ్యమంత్రిని కలిసి తమకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి, భక్తులకు ఆధునిక వసతుల కల్పన, ఆలయ పరిసరాల సుందరీకరణ, సేవలను మరింత విస్తరించే అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేస్తూ పాలక మండలికి దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్టను దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా మరింత అభివృద్ధి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట దేవస్థానం పాలక



మండలి చైర్మన్ ఎం. సత్యనారాయణ రెడ్డి, బోర్డు సభ్యులు ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, విజయ రాజం, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, డాక్టర్ మల్లయ్య, స్వాతి కాంతమనేని, ఎం. రాఘవేందర్ రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు. నూతన పాలక మండలి సభ్యులు సమిష్టిగా కృషి చేసి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచబోయిన సురేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ఖతం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి సొంతంగా చేయించుకున్న సర్వేలోనే ఆయన పరిపాలనపై తీవ్ర వ్యతిరేకత వెల్లడైందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై ప్రజాదరణ పూర్తిగా తగ్గిపోయిందని ఆయన స్పష్టం చేశారు. సగం పదవీకాలం పూర్తి చేసుకున్న వేళ ముఖ్యమంత్రి చేయించుకున్న సర్వేలో వాస్తవాలు వెలుగుచూశాయని వివరించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ సుమారు 78 సీట్లతో ఘనవిజయం సాధిస్తుందని ఆయన గట్టిగా చెప్పారు. గురువారం జూబ్లీహిల్స్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో జరిగిన కీలక సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా కలకలం రేపింది. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కేటీఆర్ తెలిపిన వివరాల ప్రకారం కేవలం రేవంత్ రెడ్డి చేయించుకున్న సొంత సర్వే మాత్రమే కాకుండా ఇతర సంస్థల నివేదికలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. రెండు ప్రముఖ మీడియా సంస్థలు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా బీఆర్ఎస్‌కు మద్దతు ఎక్కువగా ఉందని తేలింది. కేంద్ర అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఇంటెలిజెన్స్ విభాగాలు చేసిన నివేదికలు కూడా కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. ప్రజలు మళ్ళీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారని ఆ సర్వేల్లో వెల్లడైందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో ఆగ్రహం పెరిగిందని, వారు మార్పు కోరుకుంటున్నారని స్పష్టమవుతోంది. ఏ ఒక్క సర్వే కూడా కాంగ్రెస్ అనుకూలంగా లేకపోవడం గమనార్హం. ప్రజా స్పందన అంతా కేసీఆర్ నాయకత్వం వైపే మళ్లుతోందని ఇంటెలిజెన్స్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితులు కాంగ్రెస్ పతనాన్ని కళ్లకు కడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సొంత సర్వేలో వెల్లడైన వ్యతిరేకతను చూసి తట్టుకోలేకే ముఖ్యమంత్రి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తన పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి



రోజుకో అటెన్షన్ డైవర్షన్ రాజకీయానికి తెరలేపుతున్నారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు దగ్గర నుండి రైతుబంధు పథకం వరకు అన్నింటిపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపణలు చేశారు. తన తప్పులను దాచుకోవడానికి ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వేరే విషయాల మీద చర్చను మళ్లించడం ముఖ్యమంత్రికి తగదని హితవు పలికారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, అబద్ధాలతో పబ్బం గడుపుకుందామంటే సాధ్యపడదని కేటీఆర్ హెచ్చరించారు. పాలనలో విఫలమైన ముఖ్యమంత్రికి ప్రజల ముందు తలవంచుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన విశ్లేషించారు. అబద్ధాల పునాదుల మీద నిలబడిన ఈ ప్రభుత్వం ఎంతో కాలం మనుగడ సాగించదని ఆయన స్పష్టం చేశారు. సగం పాలనాకాలం ముగిసిన తర్వాత కాంగ్రెస్ పట్ల ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని, పతనం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఆ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అలాగే డిక్లరేషన్లు అన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కేటీఆర్ దుయ్యబట్టారు. సుమారు 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. తెలంగాణలోని సబ్బండ వర్గాలు కాంగ్రెస్ పాలనపై నమ్మకం కోల్పోయాయని ఆయన గుర్తుచేశారు. రైతులు, యువకులు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మోసపోయామని భావిస్తున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోని ప్రభుత్వం అధికారంలో ఉండే అర్హత కోల్పోయిందని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. హామీల అమలులో జాప్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బీఆర్ఎస్‌నే బలంగా కోరుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. బిజెపి లాంటి ఇతర పార్టీలకు ప్రజలు ఏమాత్రం అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా లేరని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ మళ్ళీ కీలకం కానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ జారుడు బండ మీద ఉందని, ఆ పార్టీ ఇక పుంజుకునే అవకాశమే లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా, ప్రజలను మభ్యపెట్టాలని చూసినా ఫలితం ఉండదని ఆయన విమర్శించారు. ప్రజల మనసులను గెలవడంలో కాంగ్రెస్ అట్టడుగున ఉందని సర్వేలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ మీద ప్రజలకున్న నమ్మకం అలాగే అభిమానం చెక్కుచెదరలేదని ఆయన చెప్పారు. ఆ పార్టీ వైపు ప్రజలు ఉత్సాహంగా చూస్తున్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మరింత బలపడి క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా కల్పించారు. ఏడు సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ సాధించిన ప్రగతిని ప్రజలు ఇంకా మరిచిపోలేదని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రగతి అంతా ఆగిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, అభివృద్ధి పనులు పడకేశాయని ప్రజలు వాపోతున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి పెరిగిపోయిందని, ప్రజల కష్టాలు రెట్టింపు అయ్యాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ దుస్థితి నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలు భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఆయన వివరించారు. ప్రజల నాడి తెలిసిన నాయకుడిగా కేసీఆర్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పట్ల పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# మాయమవుతున్న దేవుడి మాన్యాలు!

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో దేవాలయ భూములు అన్యాక్రాంతమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుడి ఆస్తులు పరుల పాలవుతున్నా, అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. కబ్జాల్లో నంబర్ వన్‌గా, రాష్ట్రంలోనే అత్యధికంగా దేవాలయ భూములు ఆక్రమణకు గురైన జిల్లాగా పాలమూరు నిలవడం దారుణం. దేవాదాయ శాఖ అధికారిక లెక్కల ప్రకారం, మహబూబ్‌నగర్ జిల్లాలో 5,522.22 ఎకరాల దేవాలయ భూములు ఉండగా, 3,018.01 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి. అంటే సగానికి పైగా భూమి కబ్జాకోరల్లో చిక్కుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 87,235.39 ఎకరాల భూములకు గాను, 20,124.03 ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. పురాతన ఆలయాలకు సంస్థానాధీశులు విరాళంగా ఇచ్చిన విలువైన భూములను కాపాడటంలో యంత్రాంగం విఫలమైంది. పవిత్రమైన భూములను కబ్జాదారులు ఆక్రమించుకొని, రాజకీయ అండతో అనుభవిస్తున్నా అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. దేవుడి ఆస్తిపై ఉన్న మమకారం కబ్జాదారుల్లో ఏమాత్రం కనిపించడం లేదు. వనపర్తి జిల్లా గోపాల్పేట కోదండరామస్వామి ఆలయ ఉదంతం కబ్జారాయుళ్ల అరాచకానికి ప్రత్యక్ష నిదర్శనం. రాణి రంగనాయకమ్మ నిర్మించిన ఆలయ రథోత్సవాలు, జాతరల కోసం సర్వే నంబర్ 425లో 10.23 ఎకరాలను కేటాయించారు. కాలక్రమేణా ఆ భూమిపై కబ్జారాయుళ్ల కన్ను పడింది. సంస్థానాధీశుల వారసులమని కొందరు, ప్రైవేట్ వ్యక్తులు మరికొందరు హక్కులు లాక్కున్నారు. న్యాయస్థానం ఆ భూమి దేవుడిదేనని 2001లోనే తీర్పు చెప్పినా, క్షేత్రస్థాయిలో ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. రికార్డుల్లో దేవాలయం పేరున్నా, రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల అక్రమ రిజిస్ట్రేషన్లు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఆలయాలకు రావాల్సిన ఆదాయం రాక, ధూపదీప నైవేద్యాలకు నోచుకోక పురాతన ఆలయాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో, దేవుడి ఆస్తులు కబ్జాదారుల జేబుల్లోకి వెళ్తున్నాయి. న్యాయవ్యవస్థ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ సాగుతున్న ఈ దందా, వ్యవస్థపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తోంది. ప్రభుత్వం ఆలయ భూములకు డీజీపీఎస్ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం కొంత ఆశాజనకమైన పరిణామం. ఉపగ్రహ సాంకేతికతతో కచ్చితమైన హద్దులను నిర్ణయించి, భూములను డిజిటలైజ్ చేయడం దీని ప్రధాన ఉద్దేశం. ఇది ఎంతవరకు ఫలితాన్నిస్తుందో, దేవుడి



భూములు మళ్లీ దేవుడికి చెందుతాయో లేక కాగితాలకే పరిమితమవుతాయో వేచి చూడాలి. ఉమ్మడి పాలమూరులో మొత్తం 18,988.24 ఎకరాల భూములు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 2,353.26 ఎకరాలు, నారాయణపేటలో 3,408.34 ఎకరాలు, జోగులాంబ గద్వాలలో 3,149.28 ఎకరాలు, నాగర్ కర్నూల్‌లో 5,843.08 ఎకరాలు, వనపర్తిలో 4,231.08 ఎకరాల భూములు ఉన్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 6,707.05 ఎకరాల భూములు పరుల ఆక్రమణల్లో ఉన్నాయి. ఇందులో 5,328.16 ఎకరాలు వివాదం లేనివి కాగా, 1,378.29 ఎకరాలు కోర్టు కేసుల్లో ఉన్నాయి. అర్చకులు 3,386.16 ఎకరాలలో సాగు చేస్తుండగా, 3,485.33 ఎకరాలను లీజు పేరిట ఇతరులకు అప్పగించారు. అధికారుల నిర్లక్ష్యమే భూములు అన్యాక్రాంతానికి ప్రధాన కారణమని స్థానికులు మండిపడుతున్నారు. విషయం తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు ఉన్నతాధికారులకు నివేదించడంలో జాప్యం చేయడం, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గడం గమనార్హం. ఎప్పుడో లీజు ఖరారు చేసుకున్నప్పటికీ, అదే పాత రేట్లతో లీజు కొనసాగించడంతో ఆలయ ఆదాయ వనరులు పడిపోతున్నాయి. దీంతో ఆస్తులు ఉన్నా అనేక దేవాలయాలు నేటికీ ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోకుండా వెలవెలబోతున్నాయి. లీజుల వ్యవహారంలో పారదర్శకత లోపించడం వల్ల, తక్కువ రేటుకే భూములను అనుభవిస్తూ కబ్జాదారులు లబ్ధి పొందుతున్నారు. ఈ దోపిడీని అడ్డుకోవడంలో దేవాదాయ శాఖ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పట్టించుకోకుండా, కేవలం ఫైళ్లకు పరిమితమవ్వడం వల్లే ఈ దుస్థితి దాపురించింది.



## నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరులోని ఆర్చిడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ విక్రయించడం, విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల ప్రాంగణంలోనే పుస్తకాలు, స్టేషనరీ విక్రయించడం నిషేధం అయినప్పటికీ, కుంట్లూరులోని ఆర్చిడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిబంధనలను ఉల్లంఘిస్తూ బుక్స్, స్టేషనరీ విక్రయిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు పాఠశాలలో తనిఖీలు నిర్వహించి, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బుక్స్, స్టేషనరీ గదిని సీజ్ చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యంపై కేవలం తనిఖీలతో సరిపెట్టకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏ పాఠశాల కూడా ఇలాంటి అక్రమాలకు పాల్పడకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని అరికట్టాలని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న ప్రైవేటు విద్యా సంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పాషా, నరేందర్, హరీష్, శశి, సాయి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ సర్కిల్ 51లో భారీ వ్యర్థాల సేకరణ

- **హైదర్‌నగర్‌లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు**

**విశాల భారతి హైదర్ నగర్ ;** ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 పరిధిలో భారీ గృహ వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రతి శనివారం ప్రత్యేక సేకరణ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం హైదర్‌నగర్ వార్డు 243 పరిధిలో తొలి ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఇళ్లలోని పాత చెక్క మంచాలు, పరుపులు, సోఫాలు, ఇతర భారీ గృహ వ్యర్థాలను రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో పడేయడంతో పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు గురు స్కూల్ ఎదురుగా ఉన్న ప్రశాంత్‌నగర్ హైటెన్షన్ రోడ్డులో ప్రత్యేక సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.భారీ వ్యర్థాలు ఉన్న ప్రజలు వాటిని సేకరణ కేంద్రానికి తీసుకువచ్చి అప్పగించాలని, అనంతరం వాటిని శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి సురక్షితంగా తరలిస్తామని చాముండేశ్వరి తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించి ఈ ప్రత్యేక డ్రైవ్‌ను విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



**హైదర్ నగర్ లో భారీ గృహ వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రం**

# షాబాద్‌లో ప్రీమియర్ ఎనర్జీస్ మెగా సోలార్ ప్లాంట్ ప్రారంభం

- **సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**
- **రూ.3,342 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన యూనిట్**

**షాబాద్ జూలై 9(విశాల భారతి):**

షాబాద్ మండలం సీతారాంపూర్ పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ ఎనర్జీస్ అత్యాధునిక సోలార్ మాడ్యూల్ తయారీ మెగా ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రీమియర్ ఎనర్జీస్ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సాలూజా, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. దాదాపు 75 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,342 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ద్వారా అదనంగా 5.6 గిగావాట్ల సోలార్ మాడ్యూళ్ల ఉత్పత్తి సామర్థ్యం అందుబాటులోకి రానుంది. దీంతో సంస్థ మొత్తం ఉత్పత్తి సామర్థ్యం 11.1 గిగావాట్లకు చేరనుంది. ఈ సందర్భంగా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పరిశ్రమల స్థాపనతో పాటు స్థానిక యువతకు ఉపాధి కల్పించడానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ ప్లాంట్ ద్వారా సుమారు 2,500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు సింగిల్ విండో విధానంలో వేగవంతమైన అనుమతులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్లాంట్‌లో అత్యాధునిక G12R TOPCon సాంకేతికతతో జీరో బస్‌బార్ సోలార్ మాడ్యూళ్లను తయారు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. తయారీ ప్రక్రియలో నాణ్యత నియంత్రణ కోసం రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వ్యవస్థలను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ప్లాంట్ ప్రాంగణంలో 5.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునిక గిడ్డంగిని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## శేరిలింగంపల్లి మాజీ డిప్యూటీ కలెక్టర్
# వంశీమోహన్ మళ్లీ అరెస్ట్

- గచ్చిబౌలి ఫ్లాట్‌లో రూ. 56 లక్షల నగదు సీజ్
- బెదిరించి రెండు ఫ్లాట్ల రిజిస్ట్రేషన్

**సైబరాబాద్ - విశాల భారతి**

భూకబ్జాలు, అవినీతి అక్రమాల కేసులో శేరిలింగంపల్లి మాజీ డిప్యూటీ కలెక్టర్ (తహసీల్దార్) ఏ. వంశీమోహన్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం మళ్లీ అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుతో పాటు బినామీల పేరిట భారీగా ఆస్తులు కూడబెట్టారనే పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు ఏకకాలంలో పలుచోట్ల సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో గచ్చిబౌలిలోని ఆయన నివాసం నుంచి రూ. 56 లక్షల భారీ నగదుతో పాటు కోట్ల రూపాయల విలువైన ఆస్తుల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**అర్ధరాత్రి నుంచి ఏసీబీ మెరుపు దాడులు..**

శేరిలింగంపల్లి మండలంలో వంశీమోహన్ తహసీల్దార్‌గా పనిచేసిన కాలంలో పెద్ద ఎత్తున భూదందాలకు పాల్పడినట్లు ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆయనపై నిఘా ఉంచిన అధికారులు, వంశీమోహన్‌తో పాటు ఆయన బినామీలుగా అనుమానిస్తున్న వారి ఇళ్లపై గురువారం తెల్లవారుజాము నుంచే ఏకకాలంలో దాడులు ప్రారంభించారు. గచ్చిబౌలిలోని వంశీమోహన్ లగ్జరీ ఫ్లాట్‌తో పాటు కూకట్‌పల్లి, మాదాపూర్, శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లోని ఆయన బినామీల ఇళ్లలో సోదాలు కొనసాగాయి.


వంశీ మోహన్ (ఫైల్)

**గచ్చిబౌలి ఫ్లాట్‌లో రూ. 56 లక్షల నగదు లభ్యం..**

గచ్చిబౌలిలోని వంశీమోహన్ సొంత ఫ్లాట్‌లో సోదాలు నిర్వహించిన అధికారులకు భారీగా నగదు దొరకడం కలకలం రేపింది. ఎలాంటి లెక్కలు చూపని రూ. 56 లక్షల లిక్విడ్ క్యాష్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు పలు ఖరీదైన బంగారు ఆభరణాలు, విదేశీ కరెన్సీ, ప్రామిసరీ నోట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు.

**బలవంతపు రిజిస్ట్రేషన్లు..**
**బెదిరించి ల్యాండ్ గ్రాబింగ్...**

ఏసీబీ జరిపిన ప్రాథమిక విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. శేరిలింగంపల్లి పరిధిలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లను వంశీమోహన్ బాధితులను బెదిరించి, బలవంతంగా తన పేరు మీద రాయించుకున్నట్లు అధికారులు గుర్తించారు.

**బాధితుల నుంచి ఫిర్యాదులు..**

భూ వివాదాలను పరిష్కరిస్తానని నమ్మించి, లేదా అధికార బలంతో బెదిరించి కోట్లాది రూపాయల విలువైన ల్యాండ్స్, ఫ్లాట్లను తన బినామీల పేరిట మార్పించుకున్నట్లు ఏసీబీ విచారణలో ఆధారాలు లభించాయి.

**బినామీల ఇళ్లలో గుట్టలుగా ఆస్తుల పత్రాలు..**

వంశీమోహన్‌కు అత్యంత ఆప్తులుగా ఉన్న ఇద్దరు వ్యాపారవేత్తలు, ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇళ్లలో కూడా ఏసీబీ ప్రత్యేక బృందాలు తనిఖీలు చేపట్టాయి. వీరంతా వంశీమోహన్ బినామీలుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. వారి ఇళ్లలో లభించిన డాక్యుమెంట్లను పరిశీలించగా.. రియల్ ఎస్టేట్ వెంచర్లలో పెట్టుబడులు, వందల ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్స్, కమర్షియల్ స్పేస్‌లకు సంబంధించిన పత్రాలు లభ్యమయ్యాయి. వీటి మార్కెట్ విలువ వందల కోట్లలో ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**మళ్లీ కటకటాల్లోకి...**

గతంలోనూ ఒకసారి అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయిన వంశీమోహన్, మళ్లీ అదే తరహా అక్రమాలకు పాల్పడుతూ పట్టుబడటం రెవెన్యూ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆస్తుల తనిఖీలు పూర్తికావడంతో ఆయనను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన బినామీల బ్యాంక్ అకౌంట్లను కూడా నిలిపివేయాల్సిందిగా (ఫ్రీజ్) బ్యాంకులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో ఏసీబీ లోతుగా దర్యాప్తు చేస్తోంది.

# అత్తాపూర్‌లో డ్రగ్స్ రాకెట్ భగ్నం

## ఐదుగురు అరెస్ట్, ఇద్దరు పరారీలో







**రాజేంద్రనగర్,విశాల భారతి:** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మాదకద్రవ్యాల నిల్వ, రవాణా, కొనుగోలు-అమ్మకాలలో పాల్గొంటున్న ముఠాను పోలీసులు బట్టబయలు చేశారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్ట్ చేయగా, ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. పోలీసుల వివరాల ప్రకారం, న్యూ జలాల్ బాబా నగర్‌లోని ఒక స్క్రాప్ షాప్ సమీపంలోని గదిలో MDMA, హైటర్ఎం మెఫెంటర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు, అల్ప్రాజోలామ్ మాత్రలు వంటి నిషేధిత మాదకద్రవ్యాలను అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో పోలీసులు 08072026 సాయంత్రం దాడులు నిర్వహించి A2, A3, A5, A6, A7లను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 6.65 గ్రాముల MDMA, 5 మెఫెంటర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు, 5 అల్ప్రాజోలామ్ మాత్రల సాచెట్లు, 2 ఉపయోగించని సిరింజీలు, ఒక కత్తి, 5 మొబైల్ ఫోన్లు, రూ.16,930 నగదు మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన సరఫరాదారుడైన బాకర్ (A1)తో పాటు ముజాహిద్ (A4) ప్రస్తుతం పరారీలో ఉన్నారు. అరెస్టయిన నిందితుల్లో సయ్యద్ అబుల్ హసన్ (A2) ప్రధాన పాత్రధారి కాగా, ఇతనికి పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇతడు ఇతర సహచరులతో కలిసి తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయిస్తూ సులభంగా డబ్బు సంపాదిస్తున్నట్లు గుర్తించారు. ఈ కేసు ఎన్డిపిఎస్ చట్టం కింద నమోదు చేయబడింది. పోలీసుల ఈ చర్య డీసీపీ రాజేంద్రనగర్ జోన్ శ్రీ ఎస్. శ్రీనివాస్, ఏసీపీ శ్రీ టి. శ్రీనివాస్ పర్యవేక్షణలో, అత్తాపూర్ ఎస్‌హెచ్ఓ శ్రీ కె. నాగేశ్వరరావు మరియు ఇతర అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. పోలీసుల సమర్థ చర్యను ఉన్నతాధికారులు అభినందిస్తూ, పాల్గొన్న సిబ్బందికి ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
# ప్రతి ఒక్కరి బాధ్యత



**మానవత్వంతో స్పందించిన బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి**

**విశాల భారతి ఇబ్రహీంపట్నం:**

యాచారం గ్రామ పంచాయతీ సిబ్బంది కంబాలపల్లి రామచంద్రి కుమార్తె మాధవి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ప్రమాదం అనంతరం ఆమెకు వైద్య చికిత్స తీసుకొని ఆసుపత్రి నుండి డిచార్జ్ అయ్యింది. చికిత్స అనంతరం ఖర్చులు భరించలేక కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం స్థానికంగా తెలిసిన వెంటనే బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి మానవత్వంతో స్పందించారు. మాధవి కుటుంబ పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న బూడద రామ్ రెడ్డి, ఆమె వైద్య చికిత్సకు తోడ్పాటుగా రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని ఆ ఫౌండేషన్ కమిటీ సభ్యుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం అందుకోవడంతో మాధవి కుటుంబ సభ్యులు బూడిద రామ్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్టకాలంలో ఆదుకున్న ఆయన సేవాభావాన్ని వారు కొనియాడారు. స్థానిక ప్రజలు కూడా బిఆర్ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, అవసరంలో ఉన్న వారికి ఇలాంటి సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా బిఆర్ఆర్ ఫౌండేషన్ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, విద్య, వైద్యం, అత్యవసర పరిస్థితుల్లో పేదలకు చేయూతనిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందుతోందని స్థానికులు తెలిపారు. ఈ ఘటన మరోసారి ఫౌండేషన్ సేవా దృక్పథాన్ని చాటిందని వారు అభిప్రాయపడ్డారు.

# చెరువుల సుందరీకరణకు చర్యలు : మధు యాష్కి

**నాగోల్, బండ్లగూడ చెరువుల పరిశీలన..**
**బీఆర్ఎస్ పాలనలో చెరువులు మురికి కూపాలుగా మారాయని విమర్శ**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**

నాగోల్, బండ్లగూడ చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ తెలిపారు. గురువారం జీఎస్ఐ డివిజన్ పరిధిలోని బండ్లగూడ చెరువు, నాగోల్ డివిజన్‌లోని నాగోల్ చెరువును సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని చెరువులు, కుంటలు కబ్జాలకు గురికావడమే కాకుండా మురికి కూపాలుగా మారిపోయాయని విమర్శించారు. వరదలు వచ్చిన సమయంలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే పడవల్లో తిరుగుతూ ప్రచారం చేసుకున్నారే తప్ప, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపించారు. బండ్లగూడ, నాగోల్ చెరువుల్లో మురుగునీరు కలవడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో పాటు కలుషిత వాతావరణం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డ్రైనేజీ నీరు, వరద నీటి కాలువలను పూర్తిగా వేరు చేసే విధంగా శాశ్వత ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాగోల్, బండ్లగూడ చెరువుల సమస్యలను జీహెచ్ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి రెండు శాఖల సమన్వయంతో చెరువులను ఆక్రమణల నుంచి విముక్తి చేసి అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నందున చెరువుల సుందరీకరణ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నగర అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి నిధులను ఇతర ప్రాజెక్టులకు మళ్లించిందని ఆరోపించిన మధు యాష్కి గౌడ్, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ నగర అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అనంతరం అయ్యప్ప కాలనీలో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి డ్రైనేజీ, వరద నీటి నిల్వ, మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షురాలు మంజుల రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, శశిధర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారీగా మాదకద్రవ్యాల ధ్వంసం

విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ : మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను చట్టబద్ధంగా ధ్వంసం చేసినట్లు అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ (డీడీసీ) చైర్మన్, ఐపీఎస్ అధికారి కె. గుణశేఖర్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పలు మాదకద్రవ్యాల కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి, హషీష్ ఆయిల్‌ను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలోని ప్రత్యేక కేంద్రంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా క్రైమ్ నంబర్లు 619/2024, 767/2024, 120/2025, 393/2025, 562/2025, 685/2025, 162/2026 కేసులకు సంబంధించిన మొత్తం 1,667.866 కిలోల గంజాయి, 23.712 కిలోల హషీష్ ఆయిల్ను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల ధ్వంస ప్రక్రియను ఎన్‌డీపీఎస్ చట్టం నిబంధనలు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణిక విధానాల ప్రకారం పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు.

## శంషాబాద్‌లో ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ వేడుకలు



**రాజేంద్రనగర్,విశాల భారతి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టాప్ బేకరీ చౌరస్తా నుంచి ఆర్‌బీ నగర్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. వందలాది మంది విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ ర్యాలీలో దేశభక్తి నినాదాలతో పట్టణం మార్మోగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎస్. కరుణాకర్ మాట్లాడుతూ, 1949 జూలై 9న స్థాపితమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా అవతరించిందన్నారు. గత 78 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య కోసం పోరాటాలు, జాతీయ పునర్నిర్మాణం, సామాజిక సేవ, నాయకత్వ వికాసం వంటి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నదని తెలిపారు. "జ్ఞానం-శీలం-ఏకత" అనే త్రిసూత్రం ఏబీవీపీకి ప్రాణంగా నిలుస్తోందని పేర్కొంటూ, విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విద్యా పారదర్శకత, అవినీతి నిర్మూలన, క్యాంపస్ అభివృద్ధి వంటి అంశాలపై ఏబీవీపీ నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తున్నదని తెలిపారు. రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నదని వివరించారు. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏబీవీపీ కార్యకర్తలు జైలు శిక్షలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. దేశ సమైక్యత, జాతీయ భద్రత వంటి అంశాలపై కూడా సంస్థ తన పాత్రను కొనసాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి పరశురామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బత్తుల భరత్, రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ అఖిల్, కార్యకర్తలు దినేష్, మనీష్, వేణు, తిరుపతి, వెంకట్, భరత్ వాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోహెడలో చేపల మార్కెట్‌కు శంకుస్థాపన

**రూ.47.03 కోట్లతో ఎగుమతి ఆధారిత ఆధునిక మార్కెట్.. వేల మందికి ఉపాధి కల్పించే ప్రాజెక్ట్ : కోశికె ఐలయ్య**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామంలో రూ.47.03 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఎగుమతి ఆధారిత హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు శుక్రవారం జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జీహెచ్ఎంసీ తొర్రూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తుర్కయాంజల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోశికె ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 8 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై భూమిపూజ నిర్వహిస్తారని తెలిపారు.



ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణలోనే అత్యాధునిక ఎగుమతి ఆధారిత చేపల మార్కెట్‌గా కోహెడ గుర్తింపు పొందుతుందని ఆయన పేర్కొన్నారు. హోల్‌సేల్, రిటైల్ విక్రయ కేంద్రాలు, కోల్డ్ స్టోరేజ్, శిక్షణా కేంద్రం, క్యాంటీన్, అడ్మినిస్ట్రేషన్‌కమ్‌ట్రైనింగ్ హాల్‌తో పాటు అంతర్జాతీయ ప్రమాణాలైన హెచ్‌ఏసీసీపీ (HACCP) ప్రమాణాలతో 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేక చేపల ప్రాసెసింగ్ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోజుకు సుమారు 200 మెట్రిక్ టన్నుల చేపల నిర్వహణ సామర్థ్యం కలిగిన ఈ మార్కెట్ ద్వారా ఏడాదికి సుమారు రూ.553 కోట్ల వ్యాపారం జరిగే అవకాశముందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 280 మందికి ప్రత్యక్షంగా, సుమారు 1,100 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని, మొత్తం 1,400 మందికి పైగా జీవనోపాధి అవకాశాలు ఏర్పడతాయని వివరించారు. ఆధునిక డిజిటల్ సాంకేతికతతో ఈ మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు కోశికె ఐలయ్య తెలిపారు. ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్, రియల్‌టైమ్ రిపోర్టింగ్ మొబైల్ యాప్, బ్లాక్‌చైన్ ఆధారిత ట్రేసబిలిటీ వ్యవస్థ, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్, సోలార్ వీధి దీపాలతో హరిత ఇంధన వినియోగానికి ప్రాధాన్యం ఇస్తూ మార్కెట్‌ను అత్యాధునికంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుతో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అభివృద్ధి చెందడంతో పాటు మత్స్యకారులు, చేపల వ్యాపారులు, యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, మత్స్యకారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోశికె ఐలయ్య పిలుపునిచ్చారు.

## సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సర్పంచ్ భూక్యా మరోని

- బంగారి గూడెం– చౌళ్ల తండాలో భద్రతకు పెద్దపీట
- గ్రామ ప్రజల రక్షణే లక్ష్యంగా సీసీ కెమెరాల ఏర్పాటు
- ప్రజల ప్రశంసలు అందుకుంటున్న సర్పంచ్
- ఆదర్శవంతమైన సేవలకు గ్రామస్తుల ప్రత్యేక కృతజ్ఞతలు

**కురవి విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంగారి గూడెం, చౌళ్ల తండా గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ భూక్యా మరోని-గోప నాయక్ తన సొంత నిధులతో బంగారి గూడెం మరియు చౌళ్ల తండా ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. గ్రామంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సర్పంచ్ చేపట్టిన ఈ ప్రజాహిత కార్యక్రమంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల భద్రత కోసం వ్యక్తిగతంగా ముందుకు వచ్చి సొంత డబ్బులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, సర్పంచ్ భూక్యా మరోని-గోప నాయక్ ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతకు బంగారి గూడెం మరియు చౌళ్ల తండా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్షా కాల సన్నద్ధతపై శంషాబాద్ జోన్‌లో అన్ని శాఖల సమన్వయ సమావేశం



**జోనల్ కమిషనర్ కుమారి కె. చంద్రకళ**

**రాజేంద్రనగర్,విశాల భారతి**

జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ కార్యాలయంలో ఈ రోజు జోనల్ కమిషనర్ కుమారి కె. చంద్రకళ ఆధ్వర్యంలో వర్షాకాల సన్నద్ధతపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ, హైడ్రా, విద్యుత్ శాఖ, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ( హెచ్ఎం డబ్ల్యూఎస్ ఎస్ బి ), పోలీస్ శాఖ, రోడ్లు & భవనాల శాఖ (R&B), నేషనల్ హైవే అథారిటీ, హెచ్ఎండిఏ , హెచ్ఆర్డిసిఎల్ , హెజి సిఎల్ , ఐఆర్బి ఇన్‌ఫ్రా తదితర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో జోనల్ కమిషనర్‌తో పాటు ట్రాఫిక్ ఏసీపీ, అదనపు డీసీపీ (ట్రాఫిక్), శంషాబాద్ పాల్గొని వర్షాకాలంలో చేపట్టాల్సిన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా ప్రధానంగా కింది అంశాలపై చర్చించి సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు:**

- నీరు నిలిచే ప్రాంతాల (వాటర్ లోగ్గింగ్ పాయింట్స్ ) నివారణకు తక్షణ చర్యలు
- రహదారులపై గుంతల (Potholes) మరమ్మతులను వేగవంతం చేయడం
- నాలాలు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, డ్రెయినేజీ వ్యవస్థల పనుల పురోగతిని పర్యవేక్షించడం
- కుంటలు, చెరువుల సంరక్షణతో పాటు వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించడం
- సీసీ రోడ్ల నిర్మాణం మరియు మరమ్మతులను వేగంగా పూర్తి చేయడం
- తాగునీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం
- ఫిరంగి నాలాతో పాటు ఇతర ప్రధాన నాలాల డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయడం
- శంషాబాద్ బస్ స్టాండ్ నుండి రాళ్లగూడ రోడ్డు వరకు హెచ్ఆర్డిసిఎల్ చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం

అలాగే వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఈఈ లు), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (డ్యూటీ .ఈఈ లు), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈ లు) మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**జోనల్ కమిషనర్ పేషీ**
**శంషాబాద్ జోన్, జీహెచ్ఎంసీ**

# బిఎల్ఓలకు ఐడెంటి కార్డుల పంపిణీ



**ఆర్మూర్, విశాల భారతి:** బి ఎల్ ఓ లకు గురువారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ వెంకటేష్ ఐడెంటి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియను ప్రతి గడపగడపకు మరియు ప్రతి ఓటర్ కు చేరవేసే కార్యక్రమంలో భాగంగా ఐడెంటి కార్డులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కును నమోదు చేసుకునేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నందిపేట్ సర్పంచ్ ఎర్రం ( సిలిండర్ )లింగం, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**వాజేడు జూలై 9 విశాల భారతి ;** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ బాబు ఇంటి ఆవరణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ గిరిజన కుటుంబంలో పుట్టిన ఆమె ఎంతో ఎత్తుకు ఎదిగి మంత్రిగా ములుగు జిల్లాకు ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మన మంత్రి సీతక్కలా మహిళలు, మహిళ ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు, సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాధరాజు, చెన్నం ఎల్లయ్య, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, వాజేడు నాగారం సర్పంచ్ బోధిబోయిన స్వరూప, ఆత్మ డైరెక్టర్ గౌరారపు వెన్నెల, జాక పార్వతి కాకర్లపూడి కళ్యాణ్ , ఎస్కే కాజావాలి, షబ్బీర్ , చెన్నం శ్రీను , చెన్నం సురబాబు చెన్నం మోహన్ రావు ఎట్టి లక్ష్మయ్య,అనుముల సంజీవ్ మరియు సీతక్క అభిమానులు పాల్గొన్నారు.

# దొంగలకు కొమ్ముగాసిన ఫారెస్ట్ ఆఫీసర్



**విశాల భారతి:కొత్తగూడెం;** రాత్రి వదిలేసి తెల్లారి స్వాధీనం పట్టుకొన్న కలపను వదిలేసిన ఫారెస్ట్ ఆఫీసర్స్ 3 ట్రాక్టర్ ల కలప లో రెండు ట్రాక్టర్ ల కలప మాయం నేడు ఒక్క ట్రాక్టర్ కలప స్వాధీనం బీట్ ఆఫీసర్ భర్త దౌర్జన్యం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మిలో నిన్న అటవీ శాఖ అధికారుల అత్యుత్సాహం అదుపులోకి తీసుకొన్న కలపను వదిలేసి స్మగ్లర్లకు కొమ్ము కాసిన ఘటన జరిగింది. గూడూరు ఎఫ్ డి వో కు విశ్వసనీయా సమాచారం మేరకు అయన నిన్న సాయంత్రం మూడు ట్రాక్టర్ల కలపను అదుపు లోకి తీసుకొని కలపను వదిలేసి వచ్చారు.ఈ విషయం లో ఓ బీట్ ఆఫీసర్ భర్త దౌర్జన్యం చేసి సిబ్బందిని తిప్పి పంపినట్లు సమాచారం.విషయం ఉన్నతధికారులకు తెలియడంతో రేంజ్ సిబ్బంది గురువారం పంపి సదరు కలపను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు దీంతో సిబ్బంది వెళ్లి ఒక్క ట్రాక్టర్ కర్రను మాత్రేమే రేంజ్ కార్యాలయానికి తరలిస్తున్నట్లు సమాచారం. మరో రెండు ట్రాక్టర్ల కలప ఎటు వెళ్లినట్లు అనేది ఫారెస్ట్ ఆఫీసర్స్ చెప్పాల్సి ఉంది.

# నూతన గృహాన్ని ప్రారంభించిన సర్పంచ్ సునీత కొమ్మల నాయక్



**(విశాల భారతి): గూడూరు;** మహబూబాబాద్ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవతో ఈరోజు గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుగూడెం కి చెందిన గుండమల్ల కవిత వినోద్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని ప్రారంభించిన గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ వారితోపాటు గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. వార్డు మెంబర్లు. ఇనుముల యకాంబరం. చీర బోయిన కుమార్. పత్యం వెంకన్న. ధారావత్ కిషన్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్. ఎలమందల శ్రీనివాస్. గోనే శోభన్. నాగేలి వీరస్వామి పంజరబోయిన శ్రీను. షాజహాన్. రాజేష్. బెజ్జం మధుకర్. బెజ్జం వెంకటేష్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి



**తిరుమలగిరి,విశాల భారతి :** రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిగా వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు, కార్యదర్శి సంకేపల్లి విఠల్ రెడ్డి, బన్వరి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని సర్వీస్ పెన్షనర్లు ఎర్ర సోమయ్య, రావుల మారయ్య, ఫ్యామిలీ పెన్షనర్లు ఎం రుక్మిణమ్మ, ఎల్ సరోజినీదేవి లను సభ్యత్వం చేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీ అమలులో జాప్యం తగదని రిపోర్ట్ వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని, నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పటిష్టంగా అమలుపరచాలని, వెల్నెస్ సెంటర్లు లేని జిల్లాలలో కూడా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి పుల్లయ్య, కూటికంటి కొమిరెల్లి, కేసిడి రాంరెడ్డి, పందిరి సత్యనారాయణ, లాకావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్సాయిపాలెం పాఠశాలలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**అడవిదేవులపల్లి విశాల భారతి ;** అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలను సర్పంచ్ మోతిలాల్ చేతులు మీదగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ప్రభుత్వం దాతలు అందిస్తున్న ఇలాంటి సదుపాయాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువు ద్వారానే గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తు మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డుల మెంబర్లు,పాఠశాల ఉపాధ్యాయులు ఈ రమేష్, డి సింధు,ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా డిప్యూటీ డైరెక్టర్ దేశిరాం నాయక్

- **పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు**
- **గిరిజన సంక్షేమానికి సీతక్క సేవలు ఆదర్శమని ప్రశంసలు**
- **ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష**
- **ఆప్యాయ వాతావరణంలో జన్మదిన వేడుకలు – మంత్రి సీతక్కకు ఘన అభినందనలు**



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి ):** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి దనసరి సీతక్క జన్మదినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ మహబూబాబాద్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీ దేశిరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రజల పట్ల చూపుతున్న అంకితభావం, ముఖ్యంగా గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మహిళల సాధికారత, గ్రామీణాభివృద్ధి, విద్య, సంక్షేమ రంగాల్లో మంత్రి సీతక్క చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని దేశిరాం నాయక్ పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆమె ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేస్తున్న నాయకురాలని అభినందించారు. ప్రజా సేవలో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండి దీర్ఘకాలం ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన మర్యాదపూర్వక సమావేశంలో విద్యారంగానికి చెందిన ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పుల్సం శ్రీనివాస్, శ్రీ ఈసం సురేందర్‌రావు, శ్రీ బానోతు సక్రు తదితరులు మంత్రి సీతక్కను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సభలో పాల్గొన్న వారు మంత్రి సీతక్క ప్రజలతో మమేకమై పనిచేసే నాయకురాలని, గిరిజనుల సంక్షేమానికి విశేష ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఆమె సేవలు మరింత విస్తరించి, రాష్ట్రాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆప్యాయత, అభిమానపూర్వక వాతావరణంలో సాగగా, పాల్గొన్న ప్రతినిధులు మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె ప్రజా సేవా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ఛాత్రోన్‌కి గూంజ్‌లో విద్యార్థుల గళం



**నీట్ పేపర్ లీకేజీపై యువజన కాంగ్రెస్ ఆందోళన.. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**

తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛాత్రోన్ కి గూంజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు మన్సురాబాద్ డివిజన్ SVL ఏరినా లో విద్యార్థులతో ముఖాముఖి చర్చా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ యువజన కాంగ్రెస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వేషధారణలో వినూత్న నాటికను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా నష్టపోయిన పలువురు విద్యార్థులు వేదికపై తమ అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. సంవత్సరాల పాటు కష్టపడి చదివినా పరీక్షల్లో జరిగిన అవకతవకలతో తమ భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దేశ విద్యా వ్యవస్థలో నెలకొన్న లోపాలు, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, ప్రశ్నాపత్రాల లీకేజీల వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న ఇబ్బందులను వివరించారు. విద్యను వ్యాపారంగా కాకుండా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఉదయభాను చిబ్, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను కాపాడటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనల్లో బాధ్యులపై ఇప్పటికీ కఠిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే విధానాలను యువజన కాంగ్రెస్ ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్న వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా పారదర్శకమైన, విశ్వసనీయమైన పరీక్షా విధానాన్ని అమలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ రావు, రాష్ట్ర ఇన్‌చార్జిలు ఖాలీద్, భవ్య, యువజన కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, ఇతర జిల్లాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టుకు బెదిరింపులు





**కాలనీ సమస్యపై వార్త రాసినందుకే దుర్భాషలాడారని ఆరోపణ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడం నేరమా అని ప్రశ్నించిన పాత్రికేయుడు**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని లెక్చరర్స్ కాలనీ డివిజన్ కుంట్లూరు రోడ్డులో ఉన్న శుభోదయ కాలనీలో ఓ సీనియర్ జర్నలిస్టుకు బెదిరింపులు ఎదురైన ఘటన గురువారం చోటుచేసుకుంది. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై వార్త ప్రచురించినందుకే మాజీ కాలనీ అధ్యక్షుడు తనను దుర్భాషలాడుతూ, కాలనీ ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరించారని సదరు జర్నలిస్టు ఆరోపించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..శుభోదయ కాలనీ రోడ్డు నంబర్-1లోని ఓ మటన్ షాపు సమీపంలో గత వారం రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లి తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో పాటు స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను కాలనీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో, ప్రజా సమస్యగా గుర్తించి సదరు సీనియర్ జర్నలిస్టు పత్రికలో వార్త ప్రచురించారు. వార్త ప్రచురితమైన అనంతరం సంబంధిత అధికారులు స్పందించి శుభోదయ కాలనీకి చేరుకుని పరిశీలించారు. సమీపంలోని ఓ భవనం నుంచి వచ్చే డ్రైనేజీ పైప్‌లైన్ చిన్నదిగా ఉండటమే సమస్యకు కారణమని గుర్తించిన అధికారులు, ఇంటి యజమానికి పెద్ద పైప్‌లైన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన మాజీ కాలనీ అధ్యక్షుడు, మా కాలనీలో అద్దెకు ఉంటూ వార్తలు రాస్తావా... కాలనీ ఖాళీ చేసి వెళ్లిపో అంటూ అవమానకర పదజాలంతో దుర్భాషలాడినట్లు జర్నలిస్టు ఆరోపించారు. అక్కడే ఉన్న పలువురు స్థానికులు కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పినట్లు సమాచారం. ఈ ఘటనపై స్పందించిన సదరు జర్నలిస్టు, తాను గత 24 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నానని తెలిపారు. శుభోదయ కాలనీలో పార్కు హైమాస్ట్ లైట్లు పనిచేయకపోయినా, వీధి దీపాలు వెలగకపోయినా, రోడ్లపై చెత్త పేరుకుపోయినా, డ్రైనేజీ సమస్యలు వచ్చినా పత్రికలో వార్తలు రాసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశానని గుర్తు చేశారు. అద్దెకు ఉండేవారికి ప్రజా సమస్యలపై మాట్లాడే హక్కు లేదా? జర్నలిస్టు ప్రజా సమస్యలను రాయడం నేరమా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత అని, వాటిని అడ్డుకునేందుకు బెదిరింపులు, అవమానాలకు పాల్పడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. తనపై ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి దాడి జరిగినా అందుకు తనను బెదిరించిన వ్యక్తే బాధ్యత వహించాలని సదరు జర్నలిస్టు స్పష్టం చేశారు. ఈ ఘటనపై జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు స్పందించి పాత్రికేయుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సతమ్రై వద్ద ఘోర రోడ్డు ప్రమాదం – ఇద్దరు మహిళలు మృతి



**రాజేంద్రనగర్, విశాల భారతి :** 09072026 తేదీ ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో శంషాబాద్ నుండి సతమ్రై వైపు వెళ్తున్న బొలెరో వాహనం (నంబర్: KA13AA4726) సతమ్రై బస్ స్టాప్ సమీపంలో రోడ్డును దాటుతున్న ఇద్దరు మహిళలను ఢీకొట్టిన దుర్ఘటన చోటుచేసుకుంది. మృతులు సుమ (55) మరియు చిలకమర్తి సువర్ణ (66)గా గుర్తించబడ్డారు. వీరిద్దరూ సతమ్రైలోని రాజీవ్ గృహకల్ప నివాసులు. శంషాబాద్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం ప్రకారం, మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించిన సమయంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. విచారణలో వాహనం నడిపిన డ్రైవర్ జైసన్ వీఎల్ (21), తండ్రి లక్ష్మణ్, నివాసం కర్ణాటకగా గుర్తించారు.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

# బాబుల్‌రెడ్డి నగర్‌లో ఎస్ఐఆర్ స్టాల్ పరిశీలన



**రాజేంద్రనగర్,విశాల భారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గం బాబుల్ రెడ్డి నగర్‌లో భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమానికి ఏర్పాటు చేసిన స్టాల్‌ను తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడి ఎన్యుమరేషన్ ఫారాలు నింపే విధానంపై అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిగ్గా నమోదు చేసి నిర్దేశిత గడువులోగా సంబంధిత బిఎల్ఓ కు సమర్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన ఓటర్లు ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఎస్ఐఆర్ సహాయ కేంద్రాలు వారికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఓటరు జాబితాను ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. పాండు యాదవ్, సంతూ గౌడ్, రమేష్ రెడ్డి, చెన్నమ్మ, గోపాల్ నాయక్, శంకర్ రెడ్డి, రాజ్ స్వామి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హయాత్‌నగర్ సమస్యలపై సామ ఫైర్

- **ఎస్ఐఆర్ సమావేశంలో అధికారులకు వినతులు.. హయాత్‌నగర్, హైకోర్టు కాలనీ డివిజన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** హయాత్‌నగర్ సర్కిల్-14లో డిప్యూటీ కమిషనర్ (డీసీ) అధ్యక్షతన నిర్వహించిన ఎస్ఐఆర్ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హయాత్‌నగర్ డివిజన్, హైకోర్టు కాలనీ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రాంతంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కొరతతో పాటు స్థానికంగా కొనసాగుతున్న పలు సమస్యలను ఒక్కొక్కటిగా అధికారుల ముందు ప్రస్తావించారు. ప్రతి సమస్యను పూర్తి వివరాలతో, ఆధారాలతో వివరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సామ తిరుమల రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో అధికారులు సమస్యలను నమోదు చేసుకొని, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ మహాకుంభాభిషేకం ఘనంగా ఆలయ పునఃప్రతిష్ట



**రాజేంద్రనగర్,విశాల భారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని హైదర్ గూడ (ఎర్రబోడ)లో వెలసిన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయ పునఃప్రతిష్ఠ మరియు మహాకుంభాభిషేక మహోత్సవం ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. గ్రామం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడగా, వేదఘోషల మధ్య నిర్వహించిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి తీర్థప్రసాదాలను స్వీకరించి, ఆలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలిపారు. దేవాలయం అభివృద్ధి చెందడం ద్వారా ప్రాంతంలో ఆధ్యాత్మిక చైతన్యం మరింత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం 10వ మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి స్వామిజీ వారి కరకమలములచే అమ్మవారి యంత్ర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, శాంతి పౌష్టిక మంత్ర హవనములు తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. అర్చకుల వేదపఠనాలతో పాటు హోమగుండాల నుండి వెలువడిన పవిత్ర ధూమం కార్యక్రమానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చింది. ఉదయం జరిగిన ప్రతిష్ఠా మహోత్సవంలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించగా, గ్రామస్థులు, నిర్వాహకులు ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగించాలని కోరుకున్నారు.



# నా హాట్ పిక్స్ ఆశించి రావద్దు

టాలీవుడ్ బోల్డ్ హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ తన ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్ ఛానెల్‌కు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి గట్టిగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఇటీవల కాలంలో సెలబ్రిటీలు తమ అభిమానులకు మరింత దగ్గరవ్వడానికి ప్రత్యేకంగా సబ్‌స్క్రిప్షన్ ఛానెళ్లను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. అయితే పాయల్ రాజ్‌పుత్ ప్రారంభించిన ఈ ఛానెల్‌పై నెట్టింట కొన్ని తప్పుడు అపోహలు, ప్రచారాలు మొదలయ్యాయి. దీనిపై ఆమె తాజాగా స్పందిస్తూ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడమే కాకుండా, అసలు విషయం ఏంటనేది వివరించింది.చాలా మంది నెటిజన్లు, అభిమానులు తన సబ్‌స్కైబర్ ఛానెల్‌లో ఎలాంటి కంటెంట్ ఉండబోతోందని వరుసగా మెసేజ్‌లు చేస్తున్నారని, అందుకే అందరికీ ఒకేసారి క్లారిటీ ఇవ్వాలని భావిస్తున్నట్లు పాయల్ తెలిపారు. కేవలం ఎక్స్‌ప్లిసిట్ కంటెంట్, గ్లామరస్ లేదా 'హాట్ పిక్స్' ఆశించి ఎవరైనా తన ఛానెల్‌ని సబ్‌స్కైబ్ చేసుకోవాలనుకుంటే.. దయచేసి ఆ పని చేయవద్దని ఆమె స్పష్టం చేశారు. అలాంటి వారి కోసం ఈ వేదిక అస్సలు కాదని తేల్చి చెప్పారు. ఒక నటిగా కాకుండా, తెర వెనుక ఉండే తన అసలైన వ్యక్తిత్వాన్ని, నిజ జీవితంలోని అన్‌ఫిల్టర్డ్ క్షణాలను, తన రోజువారీ ప్రయాణాన్ని పంచుకోవడానికే ఈ ప్రత్యేక ఛానెల్‌ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం తనను ఒక వ్యక్తిగా ఇష్టపడేవారికే ఈ స్పేస్ స్వాగతం పలుకుతుందని పాయల్ అన్నారు. ఒక మహిళగా, నటిగా తన వ్యక్తిగత హద్దులను అర్థం చేసుకుని, వాటిని గౌరవిస్తున్న ప్రతి ఒక్క అభిమానికి ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,విశాల భారతి :** శంషాబాద్‌లోని నర్సింగి రోడ్ ప్రాంతంలో నిర్మించబడనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి నూతన ఆలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ (శంకుస్థాపన) కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆలయ నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పూజలు నిర్వహించి, నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఇలాంటి ఆలయ నిర్మాణాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల్లో ధార్మిక విలువలను మరింత బలపరుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పుణ్యకార్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అంతటా భక్తి భావం వెల్లివిరిసింది.

# ఎంపీ రవిచంద్ర కు పార్లమెంటరీ పార్టీ బాధ్యతలు

## కొత్తగూడెంలో గులాబీ శ్రేణుల సంబురాలు



**భద్రాద్రి ప్రతినిధి :విశాలభారతి :** రాజ్యసభ ఎంపీ, బడుగుల ప్రతినిధి వద్దిరాజు రవిచంద్ర ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా నియమిస్తూ.. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ కొత్తగూడెంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. బస్టాండ్ సెంటర్ లోని టిబిజికెఎస్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సమక్షంలో పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. బాణాసంచా కాల్చి తమ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బాదావత్ శాంతి మాట్లాడుతూ అధినేత కేసీఆర్ మరోసారి పార్టీ విధేయతకు, కష్టపడి పనిచేసే నాయకత్వానికి పెద్దపీట వేశారని కొనియాడారు. ఎంపీ రవిచంద్ర అందర్నీ సమన్వయం చేసుకుంటూ.. పార్టీ పటిష్టత లక్ష్యంగా పనిచేసుకుంటూ పోతున్నారని అన్నారు. పార్టీకి కష్ట కాలంలో ఢిల్లీలో పార్లమెంట్ లోపల, బయట బీఆర్ఎస్ గళాన్ని వినిపిస్తూ ధీటుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎంపీ రవిచంద్ర కు మరిన్ని ఉన్నత పదవులు లభించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో *రాజ్యసభ ఎంపీ, బడుగుల ప్రతినిధి వద్దిరాజు రవిచంద్ర ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా నియమిస్తూ.. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ కొత్తగూడెంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకు బాపన అనుదీప్, జిల్లా నాయకులకు బొమ్మిడి రమాకాంత్, పెయింటర్ రాజేష్, ముత్యాల రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, వేమునూరు శివ, జగడం కిరణ్, సర్పంచులు రతన్ నాయక్, బలరాం నాయక్, ముద్దంగుల మహేష్, రాజేష్, సచిన్, పూర్ణా నాయక్, కరాటే శ్రీనివాస్, టీబీజీకేస్ నాయకుడు కాజా పాషా, మిట్టపల్లి కిరణ్,గట్టువేణుగోపాల్వి శాల్ కిరణ్,బొమ్మలశ్రీనివాస్,ఈమునూరి సాయి ఈమునూరి ఉదయ్, బాలి ప్రవీణ్,కుసుమ హిమన్,సాయి,విశ్వనాధ్,నితిన్, బన్నీ, నిఖిల్, కనకం అన్ని, సాయి, జయంత్,ఎండి అసద్,ఇంతియాజ్ సిహెచ్ మహేష్,సిహెచ్ ప్రేమ్ కుమార్,బి రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడ మాస సంబరాలు



**సికింద్రాబాద్, విశాలభారతి :** అమ్మవారికి శ్రావణమాసంతో పాటు ఆషాడ మాసం కూడా ఎంతో ప్రీతిపాత్రమైనదని మహిళా భక్తులు కొనియాడారు. సికింద్రాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ లోని మిస్సెస్ ఇండియా తెలంగాణ సుధా నాయుడు నివాసంలో ఆషాడ మాస సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మహిళలందరూ ఒకరికొకరు పసుపు కుంకుమలు, తాంబూలాలు ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాంప్రదాయ దుస్తులలో మెరిసిపోయిన మహిళలు గోరింటాకు పెట్టుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. అనంతరం వివిధ రకాల పిండి వంటకాలతో సహపంక్తి భోజనాలు చేశారు. మిస్సెస్ ఇండియా తెలంగాణ సుధాదేవి నేతృత్వంలో సాగిన ఈ వేడుకల్లో భవ్య, దివ్య, జాగృతి, నిశితా రెడ్డి, లావణ్య అదారి తదితరులు పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయొద్దు

## పీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్

**మొయినాబాద్ జూలై 09(విశాలభారతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని పీసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ బీఎల్ఏల మాస్టర్ ట్రైనర్ గౌరి సతీష్ సూచించారు.మండలంలోని నక్కలపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఓటరు తన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి వివరాలతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా నింపి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా సంబంధిత బీఎల్‌వోకు అందజేయాలని కోరారు. ఓటు హక్కు భారత ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ఓటరు జాబితాలో పేరు సక్రమంగా ఉండేలా ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో ఓటు హక్కు వినియోగంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మలి మనయ్య, నక్కలపల్లి సర్పంచ్ మంగళారం యాదయ్య, ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్, బీఎల్‌వో యాదగిరి, నాయకులు కృష్ణయ్య, ఖాజా పాషా, భాను గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, శ్రీశైలం తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.